# పని ప్రదేశాలలో లైంగిక హింస

## అపోహలు – నిజాలు



**మామూలుగా మర్యాదగా వేళాకోళం ఆడితే మహిళలకు ఎటువంటి అభ్యంతరం ఉండదు. అది లైంగిక హింస కాదు.**

మహిళ ఇష్టానికి వ్యతిరేకంగా ఎటువంటి వేళాకోళమయినా లైంగిక హింస కిందే లెక్క. దీనితో పని ప్రదేశంలో అభద్రమైన వాతావరణం ఏర్పడుతుంది. దీనివల్ల మహిళ శారీరక, మానసిక ఆరోగ్యంపైన చెడు ప్రభావం పడుతుంది. అంతేకాక ఇది ఆమె రక్షణ కి సంబంధించిన ప్రశ్న కూడా. మహిళకు ఉద్యోగం మానేసే దుస్థితి కూడా ఏర్పడుతుంది.



**తన హావభావాలతో, వస్త్రధారణతో పురుషులను ఆకర్షించాలన్న ప్రయత్నం చేసే మహిళయే లైంగిక హింసకు గురవుతుంది.**

లైంగిక హింస ఏ మహిళ పట్ల అయినా జరగవచ్చు. ఇందులో ఆమె వయసు, హావభావాలు, వస్త్రధారణకి ఎటువంటి సంబంధం లేదు, ఉండదు. మహిళను కేవలం ఒక భోగ్య వస్తువుగా చూసే దృష్టే లైంగిక హింసకి కారణమవుతుంది. దీనివల్ల మహిళ శ్రమకు విలువ తగ్గుతుంది. ఆమె హక్కులకు భంగం కలుగుతుంది.



**మహిళ అవతలివాళ్ళు చేసే వేళాకోళాన్ని పట్టించుకోకూడదు. అప్పుడు మెల్లి మెల్లిగా ఇదంతా తగ్గిపోతుంది.**

మహిళ ఇష్టానికి వ్యతిరేకంగా – పెద్దదికాని, చిన్నదికాని ఎటువంటి వేళాకోళమైనా సరే తప్పే. దీనిపై మౌనంగా ఉంటే లైంగిక హింస తగ్గదు. పైగా ఇదంతా సమ్మతమే అనుకుని లైంగిక హింస ఎక్కువగా చేసే ప్రమాదం ఉంది. అందువలన ప్రారంభంలోనే దీనిని వ్యతిరేకించాలి, ఎదిరించాలి. ఆయినా ఆగకపోతే ఫిర్యాదు చేయాలి.

**స్నేహం చేయడాన్ని కానీ, ప్రేమించే ప్రయత్నాన్ని కానీ, కోరికల్ని వ్యక్తపరచడాన్ని కానీ చట్టం ఆపలేదు.**

మహిళ తన ఇష్టపూర్వకంగా ఏర్పరుచుకునే సంబంధాలను చట్టం ఆపదు. మహిళకు ఇష్టంలేని వేళాకోళం, ఏడ్పించడం, స్నేహం చేయాలని, సంబంధం పెట్టుకోవాలని బలవంత పెట్టడం చేస్తే అది తప్పు, చట్టరీత్యా నేరం కూడా.



**మహిళ ప్రతీకార భావంతో లైంగిక హింస జరుగుతోందంటూ నేరారోపణ చేస్తుంది.**

ఈ ధోరణి నిరాధారమైనది, మన దగ్గర ఇందుకు సంబంధించి ఎటువంటి లెక్కలు లేవు. ఎక్కువగా మహిళలు ఉపాధి కోల్పోతామన్న భయంతోను, చెడ్డపేరు వస్తుందన్న బెదురుతోను అసలు ఫిర్యాదే చేయరు. ఫిర్యాదు చేసిన వాటిలో చాలా తక్కువ ఫిర్యాదులు నిరాధారమైనవని వెల్లడయింది.




BHUMIKA WOMEN'S COLLECTIVE
Website: www.bhumikawomenscollective.com

Translation & Printing Support: UN WOMEN

PLD
PARTNERS FOR LAW IN DEVELOPMENT
www.pldindia.org